# బహుళ అంతస్థుల నిర్మాణాలపై చర్యలు ఏవి..!?

- నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి
- బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్



**కొత్తగూడెం, ఫిబ్రవరి12(కెరటం ప్రతినిధి)**

చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ కాలనీ గ్రామ పంచాయితీలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై, వారికి సహకరిస్తున్న పంచాయతీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా డిఆర్ఓ రవీంద్ర నాథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ చుంచుపల్లి మండల పంచాయితీలో విధులు నిర్వహిస్తున్న కీలక అధికారి పరోక్ష సహకారంతో విద్యానగర్ పంచాయితీలో బహుళ అంతస్థుల నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాజకీయ నాయకులు, బడా వ్యాపారులు ఆర్థిక, రాజకీయ అండదండలతో ఏజెన్సీ నిబంధనలకు విరుద్ధంగా,పంచాయితీ రాజ్ చట్టాలకు వ్యతిరేకంగా బహుళ అంతస్థుల నిర్మాణాలు చేపడుతున్నా జిల్లా పంచాయితీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నరని ఇది సరైంది కాదన్నారు. ఇప్పటివరకు ఎన్ని బహుళ అంతస్థుల నిర్మాణాలకు నోటీసులు ఇచ్చారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.నోటీసులు ఇచ్చి ఫోటోలు దిగి పేపర్లకు ఫోటోలు ఇచ్చి చేతులు దుల్పుకుంటున్నారని, తర్వాత యదావిధంగా నిర్మాణాలు కొనసాగిస్తూన్నారని తక్షణమే జిల్లా అధికా రులు స్పందించి ఏజెన్సీ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో అసెంబ్లీ ఇంచార్జ్ నాగుల రవికుమార్,జెట్టి ఆనంద రావు, వంశీ,సందెల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండి.రజాక్‌కు సమస్యలు విన్నవించిన కిష్టారం ఓసి నాయకులు



కొత్తగూడెం, ఫిబ్రవరి12(కెరటం ప్రతినిధి)

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని కిష్టారం ఓపెన్ కాస్ట్ నందు పలు సమస్యలపై కొత్తగూడెం ఏరియా ఐఎన్ టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్‌కు కిష్టారం ఓపెన్ కాస్ట్ నాయకులు, ఉద్యోగులు పలు సమస్యలను విన్నవించారు. ముఖ్యంగా పి.వి కాలనీలో "ఆర్వో ప్లాంట్" ఏర్పాటు చేయాలని, కాలనీలో నీటి సమస్య పరిష్కరించాలని కిష్టారం ఓపెన్ కాస్ట్ నందు మ్యాన్ పవర్ పెంచాలని, యాక్టింగ్ చేసిన వాళ్ళకి ప్రమోషన్ ఇప్పించాలని కోరారు. అనంతరం ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్‌కు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టియుసి నాయకులు బాలాజీ, అఫ్రోజ్, యాకూబ్, సాగర్, నజీర్, అజీజ్, రాజేశ్వరరావు, అన్వర్, శ్రీనివాస్, నాయకులు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎంపిడివో మంగమ్మకు ఆత్మీయ బదిలీ సన్మానం

**కొత్తగూడెం, ఫిబ్రవరి12(కెరటం ప్రతినిధి)**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చుంచుపల్లి మండలం నుండి బదిలీపై మహబూబాబాద్ జిల్లాకు వెళ్తున్నటువంటి ఎంపీడీవో మంద మంగమ్మకి మండల ప్రజా పరిషత్ కార్యాలయం చుంచుపల్లి నందు ఆత్మీయ బదిలీ వీడ్కోలు సన్మాన సభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంగమ్మకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షు రాలు బాధావత్ శాంతి, జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, మండల ఎంపివో గుంటి సత్యనారాయణ, మండలం ప్రజా పరిషద్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు మరియు ఉపాధి హామీ పతకం సిబ్బంది పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతికి సెలవు దినంగా ప్రకటించడం హర్షణీయం

**మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోదుగు.జోగారావు**

**కొత్తగూడెం, ఫిబ్రవరి12(కెరటం ప్రతినిధి)**

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతికి సెలవు దినంగా ప్రకటించడం హర్షణీయమని, అన్ని వర్గాల వారికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోదుగు.జోగారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ సెంటర్‌లో ముఖ్యనాయకుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోదుగు.జోగారావు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల మనోభావాలను గౌరవించే విధానం అన్ని వర్గాల మహిళలకు ఆర్.టి.సి.లో ఉచిత ప్రయాణం, ఇప్పుడు లంబాడ ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతికి రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించటం హర్షణీయమని కొనియాడినారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపినారు.




